తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
9 మే 2025
పేజీలు : 10
Follow :

# బెల్టు షాపుల జోరు..

◆ విచ్చల వీడి మద్యం అమ్మకాలు
◆ రోడ్డుపాలు అవుతున్న కుటుంబాలు





**శివ్వంపేట మే 8 జనంసాక్షి:** శివ్వంపేట మండలంలో బెల్ట్ షాపుల దందా జోరందుకుంది. విచ్చల వీడి మద్యం అమ్మకాలు నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో మండలంలోని దాదాపు అన్నీ గ్రామాల్లో ఏదో ఒక చోట అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. ముఖ్యంగా యువత ఈ బెల్ట్ షాపులకు వెళ్లి అడ్డగోలుగా మద్యం సేవిస్తూ, వారి జీవితాలను వారి యొక్క భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఈ అక్రమ మద్యం అమ్మకాల వల్ల పలు కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామాల్లో విచ్చలవీడి మద్యం అమ్మకాల వల్ల నిత్యం కుటుంబ కలహాలు, గొడవలు వంటి సమస్యలు నానాటికి పెరిగిపోతున్నాయి. రోజువారి కూలీలూ, రైతు కుటుంబాలు, తమ సంపాదనను మధ్యానికి ఖర్చు చేస్తూ, పిల్లల విద్య, ఆరోగ్యం, కుటుంబ పోషణ వంటి అవసరాలను మరిచిపోతున్నారు. ఈ ఆక్రమ మద్యం అమ్మకాలపై మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక గ్రామాల్లో మహిళలు బెల్ట్ షాపులను బంద్ చేయాలనీ ఆందోళన చేస్తున్నారు. మహిళల ఆందోళనలు ప్రభుత్వానికి, ఎక్సైజ్ అధికారులకు, పోలీసులకు ఈ అక్రమ మద్యం వ్యాపారం వారికి తెలిసిన, ఇది కనిపించని అంశంగా మారిందని పలు మహిళా సంఘాల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని ఆయా గ్రామాల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తుల ప్రోద్భలంతో బెల్ట్ షాపులు నడుస్తున్నాయన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. శివ్వంపేట మండలంలో బెల్ట్ షాపుల సంఖ్య 180 నుంచి 200 వరకు ఉన్నాయంటే సాధారణ పౌరులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వీటి సంఖ్య పెరగడం వల్ల గ్రామాల్లో మద్యం ఎరులై పారుతూ గడ్డు పరిస్థితులకు దారి తీస్తోంది. ముఖ్యంగా యువత తీవ్రంగా అనారోగ్య పాలవుతున్నారు. ఇప్పటి కైన ఈ విషయం పై ఎక్సైజ్ జిల్లా అధికారులు, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ఈ అక్రమ మద్యం వ్యాపారాలను, గ్రామాల్లో బెల్ట్ షాపుల కార్యకలాపాలను అరికట్టాలని మండల ప్రజల డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల సహకారంతో మహిళలు ముందుకు వచ్చి సంసారాలు విచ్చినం కాకుండా పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. లేకపోతే గ్రామీణ జీవణ విధానం పూర్తిగా అస్తవ్యాస్తం అయ్యో పరిస్థితులు దాపురించాయంటున్నారు.

# లారీలు రావు..

## నిండిపోతున్న కొనుగోలు కేంద్రాలు

**రేవల్లి, మే 8 (జనంసాక్షి)** మండలంలోని తల్పునూర్ గ్రామంలో ఐకెపి కేంద్రం, సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో రెండింటిలో కలిపి దాదాపుగా 6000 బస్తాలు తూకం చేసి నిల్వ చేశారు. తల్పునూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏప్రిల్ 26వ తేదీన ప్రారంభించారు. దాదాపుగా 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ఐకేపీ సెంటర్‌కు రెండు లారీలు, సింగిల్ విండో సెంటర్ కు మూడు లారీలు కేవలం 350 బస్తాల సామర్థ్యం గల చిన్న లారీలను మాత్రమే పంపించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు వడ్లు ఆరబెట్టుకోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సాయంత్రం ఈదురు గాలులు, వర్షాలు పడుతుండడంతో రైతులు ధాన్యం తడిసిపోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్య కేవలం ఒక



గ్రామంలోనే కాక ఉమ్మడి గోపాల్ పేట్ మండలం అన్ని గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జనం సాక్షి పత్రిక విలేకరి లారీల కాంట్రాక్టర్ ను వివరణ కోరగా మిల్లుల దగ్గర లారీలను త్వరగా అన్లోడ్ చేయడం లేదని అన్నారు.

### వర్షాలకు భయపడుతున్నాం

**- పెద్దిరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు, తల్పునూర్ గ్రామం.**



రైతు తల్పునూర్ గ్రామంలో వరి కొను గోలు కేంద్రాలలో వరి ధాన్యం పెద్ద మొత్తంలో రైతులు పోశారు. సాయంత్రం వేళలో ఈదురు గాలులు వర్షాలకు ధాన్యం తడిసిపోతుంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలు రాకపోవడంతో మిల్లర్లకు తరలించకపోవడంతో తర్వాత తెచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టు కోవడానికి రైతులకు కళ్ళంలో స్థలం లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి అధికారులు స్పందించి లారీలను పంపించాలని కోరుతున్నారు. దీనిపై జనం సాక్షి విలేఖరి లారీల కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా ఉమ్మడి గోపాల్ పేట్ మండలం లో 89 లారీలు ఉన్నాయని, మిల్లుకు పంపించిన వరి ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా అన్లోడ్ చేయడం లేదని అన్నారు.

# చెరువును తలపిస్తున్న అంగడి బజారు



- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నిత్యం వందలాది మంది ప్రయాణం..
- నడవాలంటే నరకమే



**చేర్యాల మే 08 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తోంది. చేర్యాల పట్టణం పరిస్థితి పేరు పెద్ద ఊరు దిబ్బ అన్న చందంగా మారింది. పట్టణంలోని అంగడి బజార్ పట్టణ మధ్యలో ఉంది నిత్యం పండ్లు, కూరగాయలు అమ్ముతూనే ప్రతీ మంగళ వారం సంత జరగడంతో పాటు చుట్టుపక్కల మండలాలు, మిగతా6లో



# నిబంధనల ప్రకారమే వడ్లు కొనుగోలు

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**

**వనపర్తి బ్యూరో మే 08 జనంసాక్షి :** తాలు, గడ్డి, మట్టి లేకుండా నిబంధనల ప్రకారమే వడ్లు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశిం చారు. గురువారం వనపర్తి మండలంలోని రాజాపేట వరి కొనుగోలు కేంద్రం, ఆమడబాకులలో లక్ష్మీ నరసింహా రైస్ మిల్, పెబ్బేరు మండలంలో సప్తగిరి రైస్ మిల్, లక్ష్మీ వారాహి రైస్ మిల్, కంబ లాపూర్ రైస్ మిల్లుల్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. మిల్లుకు దొడ్డు వడ్లు వస్తె దింపుకోను అని పక్కన పెట్టడానికి వీలు లేదని కచ్చితంగా ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు బియ్యం దించుకోవాలని ఆదేశించారు. అదే విధంగా వచ్చిన లారీల ను త్వరగా అన్లోడ్ చేసే విధంగా హమా లీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక లారీ పెటాట్టలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు**



**గద్వాల నడిగడ్డ, మే8 (జనంసాక్షి)** మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా జిల్లాలోని పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో యువతకు అవగాహన కల్పించేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు ఏర్పాటు చేసిన వ్యసనముక్త భారత్ అభియాన్ ర్యాలీని జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు గురువారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మ కుమారీస్ కేంద్రం నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ, వాటికి అలవాటు పడి తమ విలువైన బంగారు భవిషత్తును వినాశనం చేసుకోవద్దని మిగతా6లో

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, మే 8 (జనం సాక్షి)**

కర్నూల్ జిల్లా కేంద్రంలోని జరిగిన రిటైర్డ్ ఎంఈఓ ఇ రాజు కుమారుడు వినీల్ కుమార్ రాజ్, అమరవాయి గ్రామానికి చెందిన జిల్లాపురం ప్రధానోపాధ్యాయుడు ఆనందం కుమార్తె శశిర వివాహ వేడుకకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు




**చారకొండ, మే 8 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు కొనసాగుతున్నాయి. గురువారం మండల కేంంలోని రైతువేదికలో ఎంపీడీవో ఇసాక్ హుసేన్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు చేసుకొన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి పత్రాలను పరిశీలించారు. మండలంలో 488 మంది ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 322 మందికి ఇంటర్వ్యూలకు హజరైనట్లు ఎంపీడీవో ఇసాక్ హుసేన్ తెలిపారు. కార్యక్రమంలో చారకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరసింహ, జూపల్లి టీజీబీ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఏపీఎం రాములు పాల్గొన్నారు.

# బాధితునికి మొబైల్ అప్పగింత

**రేవల్లి, మే 8 (జనంసాక్షి):** మండలంలోని కేశంపేట పాత తండాకు చెందిన ఆంగోతు రాజు తండ్రి దేవుల అనే వ్యక్తి తేదీ 5-4-2035 రోజు గోపాల్ పేట్‌లో తన రెడీమి మొబైల్ ఫోన్ను పోగొట్టుకోగా, అదేరోజు గోపాల్ పేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. పోలీస్ వారు సిఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఫోను గుర్తించి బాధితునికి అప్పగించామని గోపాల్ పేట్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.




# విలేకరులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



**గద్వాల్ రూరల్ మే8 జనంసాక్షి**

ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పోలీసుల నిర్బంధ తనిఖీలకు నిరసిస్తూ గురువారం టియు డబ్ల్యూజే - ఐజేయు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు సీనియర్ జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు మాట్లాడుతూ వార్త రాయడం సమాజంలో జర్నలిస్ట్ ప్రాథమిక ధర్మం అని కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదు అన్నారు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారని, ప్రజాస్వామిక విలువలను గౌరవించడం లేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. పోలీసులు ఎలాంటి నోటీస్ కూడా ఇవ్వకుండా సోదాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛకి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలి స్టులు రామకృష్ణ, హరికృష్ణ,శ్రీనివాసులు ముస్తాఫా,వెంకటేష్,మధు, లోకేష్, నల్లన్న,గోకారి,వెంకటేష్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**పత్రికలపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టే**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే8 (జనంసాక్షి):**

పత్రికలపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి అని సీనియర్ జర్నలిస్టులు అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్రప్రదేశ్ పోలీసుల దాడిని నిరసిస్తూ గురువారం సాయంత్రం జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు కంది కొండ మోహన్, పరిపూర్ణం, అహ్మదుల్లా ఖాన్,శేఖరా చారి, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ వెంకటేష్, సిపిఎం నాయకులు పోదిల రామయ్యలు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై కక్ష సాధింపుగా పోలీసులతో దాడి చేయించిందని ఆరోపించారు. పత్రికా స్వేచ్ఛను భంగం కలిగించే చర్యలకు పాల్పడితే జర్నలిస్టు కుటుంబం సహించే పరిస్థితి లేదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రా నిక్ మీడియా జర్నలిస్టులు రాం లక్ష్మణ్, బాలస్వామి, రాజేష్ గౌడ్, దర్వేశ్, కొండకింది మాధవరెడ్డి, ఏటిగడ్డ వెంకటేష్, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, సత్యం, ప్రసాద్, వినయ్ గౌడ్, శ్రీశైలం, సైదులు, పరమేష్, శ్యామ్, దస్తగిరి, విజయ్, సాదిక్, సునిగిరి సురేష్,మహమూద్, టీ.ప్రదీప్ మహమ్మద్ రహీం, వెంకటేష్, టీవీ 5 సత్యం, రియాజ్, మహమ్మద్ సమీర్, విఠల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మల్దకల్,మే 8(జనంసాక్షి)**

మండల కేంద్రం సమీపంలోని రిజర్వాయర్ కాలువ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి గురువారము కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో రిజర్వాయర్ కాలువ సమీపంలో బైక్‌పై అమరవాయి నుండి బింగ్ దొడ్డికి వెళుతున్న ఉప్పరి నర్సింహులు (45)టీఎస్ 0 6 ఈ జె 9961 నెంబర్ బైక్‌ను మాక్స్ క్యాబ్ వాహనం,మోటార్ సైకిల్ టీఎస్ 08 యు జె 9366) రెండు వాహనాలు ఢీకొన్నాయి. వాహనం ఐజా నుండి గద్వాల్ వైపు వేగంగా డ్రైవర్,అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాదంలో నర్సింహులకు ముఖం,తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తమ్ముడు ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై సంబంధిత వాహన డ్రైవర్ శ్రీధర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.33

# పలు శుభకార్యాల్లో ఎమ్మెల్యే

**జడ్చర్ల, మే 8 (జనం సాక్షి):**

జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో జరిగిన పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# 1100 క్వింటాల జొన్నల కొనుగోలు



**న్యాల్ కల్, మే 08, (జనం సాక్షి) :** జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసిన "జొన్నల కొనుగోలు కేంద్రం"లో విక్రయించేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తూ సద్వినియోగం చేసుకుంటున్నారు. న్యాల్ కల్ లోని సహకార సంఘం కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు కేంద్రానికి వచ్చి సాగు చేసిన జొన్న పంటను విక్రయిస్తున్నారు. ఈ మేరకు రెండు రోజులుగా కేంద్రానికి 1100 క్వింటాల మేరా రైతుల నుండి సహకార సంఘం అధికారులు కొనుగోలు చేశారు. క్వింటాలు జొన్న ధర రూ:3371 చొప్పున స్వీకరిస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు తరలివచ్చి సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సహకార సంఘం ఛైర్మన్ సిద్ది లింగయ్య స్వామి తెలిపారు. రైతులు ముందస్తుగా కేంద్రానికి వచ్చి ఆధార్, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలను సమర్పించాలని సూచించారు. అనంతరం విక్రయించే రైతులకు ప్రత్యేకంగా ఓ టోకెన్ ఇవ్వనున్నట్లు స్థానిక కార్యదర్శి బసవరాజు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం కృషి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- చుంచనకోటలో సీపీఐ 10వ మహాసభలు

**చేర్యాల మే 08, (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామ సిపిఐ 10వ మహాసభల సందర్భంగా గురువారం గ్రామ చౌరస్తా వద్ద సిపిఐ జెండాను సీనియర్ నాయకుడు పొన్నబోయిన విఠలయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన మహాసభకు కామల్ల అయిలయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన అందే అశోక్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు వలబోజు నరసింహా చారి, గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, పొన్నబోయిన






విఠలయ్య, గుంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

**సిపిఐ గ్రామ కమిటీ ఎన్నిక**

సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా ఇమ్మడి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పుల్ల కుమార్, కోశాధికారిగా కామల్ల అయిలయ్య, కార్యవర్గ సభ్యులుగా గుంటి ఎల్లయ్య, బింగి అయిలుమల్లు, బింగి రామ లింగయ్య, చెటుకూరి చంద్రయ్య, బింగి బాలయ్య, చేటుకూరి కనకయ్య, బింగి రామయ్య, బింగి బీరయ్య, బింగి బాలవ్వ, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఉత్తర నక్షత్ర పూజలు



**చేర్యాల మే 08, (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తరనక్షత్రం సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో ఘనంగా పూజలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దేవాలయం పూజారి ప్రహ్లాద్ బృందావనం ఆధ్వర్యంలో తడక లక్ష్మణ్–సుజాత, చిట్టా విజయ్ కుమార్–పద్మ దంపతులు గురువారం తెల్లవారు ఝాము నుండే స్వామి వారికి ఎంతో వైభోపేతంగా మహాభిషేకం, గణపతి హోమం, అలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించగా అందరిని అలరించాయి. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి

**చిలప్ చేడ్, 8మే జనంసాక్షి :** మండలంలోని గాన్య తండాలో గురువారం నాడు విద్యుత్ షాక్‌కి గురై ఆవు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. తండాకు చెందిన గుగ్లోత్ శంకర్ మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఆవులను మేతకు వదలగా పొలంలో ఉన్న ట్రాన్స్ పర్మర్ విద్యుత్ వైర్లకు ఆవుకు తగిలి విద్యుత్ షాక్‌తో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు ఖరీదు రూ. 50 వేల వరకు ఉంటుందని బాధితుడు గుగ్లోత్ శంకర్ తెలిపారు. తనకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయాన్ని అందించి తనను ఆదుకోవాలని రైతు అధికారులను కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులకు కౌన్సిలింగ్

**చేర్యాల మే 08 (జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు గురువారం చేర్యాల సిఐ ఎల్. శ్రీను ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు, వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయగా మద్యం సేవించి రిపోర్టు రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది వాహనదారులకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని, మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, చేర్యాల ప్రొబిషనర్ ఎస్ఐ సమత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## 28న కలుగొట్లకు మందకృష్ణ మాదిగ రాక

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణలు ప్రారంభం

**మానవపాడు, మే 8 (జనం సాక్షి) :** ఈనెల 28న ఉండవెల్లి మండలం కలుగొట్ల గ్రామానికి ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్య క్షులు మస్తాన్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఎలిషా మాదిగ అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామంలో సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ ఉంటుందని ఉన్నారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల ఆవిష్కరణ సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి పూలే ,అంబేద్కర్ వాదులు, ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు కలుగోట్ల శంకర్, మధు, ఎర్రోడు, ఆంజనేయులు, రాముడు, మద్దిలేటి, రాజశేఖర్,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



## జూపల్లిలో సైబర్ నేరాలపై అవగాహన

**చారకొండ, మే 8 (జనంసాక్షి) :** మండల పరిధిలోని జూపల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో గురువారం షీటీం హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. లైంగిక వేదింపులు, పోక్సో చట్టం, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో ఝాన్సీరాణి, హెచ్ సీ పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఫోటోగ్రాఫర్‌పై దాడిని చేసినవారిపై చర్యలు తీసుకోవాలి



**మల్దకల్ మే 8 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో సిహెచ్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఓ పెళ్లిలో ఫోటోగ్రాఫర్ ఫోటోలు తీస్తుండగా స్టేజి పైన నిలుచున్నవారు, తమ ఫోన్‌లో తమ ఫోటోలు తీయలేదని ముగ్గురు వ్యక్తులు ఫోటో గ్రాఫర్‌పై మద్యం సేవించి చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని జల్లగూడెం గ్రామానికి చెందిన పదిమంది యువకులు ఫోటోగ్రాఫర్లను రాజు, మధు, శ్రీకాంత్‌పై విచక్షణ రహితంగా దాడి చేశారని జోగులాంబ గద్వాల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎస్ శేఖర్ తీవ్రంగా ఖండించారు. దాడికి సంబంధించిన పదిమంది యువకులకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎస్పీని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**మల్దకల్ మే 8 (జనంసాక్షి)** మండలంలోని శేషంపల్లి గ్రామ సమీపంలోని నెట్టెంపాడు కాలువ దగ్గర రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. అమరవాయి గ్రామం నుండి దేవర ఉత్సవాలు ముగించుకొని బింగిదొడ్డి గ్రామానికి చెందిన నర్సింలు మోటార్ సైకిల్ పై బింగిదొడ్డికి వెళుతుండగా ఐజ నుండి గద్వాలకి వెళుతున్న మ్యాక్స్ క్యాబ్ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ వాహనంలో గద్వాల ప్రభుత్వ చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## వరి ధాన్యం లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు



**చారకొండ, మే 8 (జనంసాక్షి) :** లారీ బోల్తాపడి లారీ డ్రైవర్‌కు గాయాలైన ఘటన మండలంలోని తిమ్మాయి పల్లి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కల్వకుర్తి నుండి దేవరకొండ వైపుకు వరి ధాన్యం లోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడింది. ఈప్రమాదంలో లారీ డ్రైవర్ పాండు నాయక్ కు గాయాలయ్యాయి. 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వ తరలించారు. లారీ బోల్తా పడడంతో ధాన్యం బస్తాలు రోడ్డుపై చెల్లాచెదురు పడ్డాయి. వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ శంషోద్దిన్ ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ఏదుట్లలో భూ భారతి రెవెన్యూ సదస్సు




**రేవల్లి, మే 8 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని ఏదుట్ల గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. గోపాల్పేట్ ఎమ్మార్వో పాండు నాయక్, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది రైతుల ఒక్కొక్కరి సమస్యలను అడిగి తెలుసుకుని వారి దరఖాస్తులు స్వీకరించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాను సారం, ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశిలా రెడ్డి సూచనతో గ్రామ కాంగ్రెస్ నాయకులు భూ భారతి కార్యక్రమానికి వచ్చినటువంటి రెవెన్యూ సిబ్బందికి పూర్తి సహకారం అందించారు. ఈ సదస్సులో 45 దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు మెడికల్ రాజు, దేవుని విష్ణు, డీలర్ రాములు, ఉప్పరి విష్ణు, పెద్ద రాములు, ఈశ్వరయ్య, రామస్వామి, వెంకటేశు, రాజు, గురుమయ్య పాల్గొన్నారు.



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తం : ఎస్సై

**న్యాల్ కల్, మే 08, (జనం సాక్షి) :**
అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తాం, మీకు లాటరీ దక్కింది, మీరు కొంత నగదు చెల్లిస్తే పది రెట్లు అదనంగా ఆదాయం లభించనుంది అంటూ.. అంతర్జాలం (ఆన్ లైన్) మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హదునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ సూచించారు. గురువారం సాయంత్రం న్యాల్ కల్ లోని మాడి వాళ్ చౌక్ ప్రధాన కూడలి వద్దకు చేరుకున్న పలువురికి అంతర్జాల మోసాల పట్ల అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే కాల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమాత్రం అనుమానం వచ్చిన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారామ కళ్యాణం



**నంగునూరు, మే 8 (జనం సాక్షి)**
మండలంలోని దేవుని నర్మెట గ్రామంలో శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఆలయ సీతారామ కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ల బండి వెంకట రమణాచారి, కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట రమణాచారి మాట్లాడుతూ సోమవారం వరకు జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం, ఆదివారం బండ్లు తిప్పే కార్యక్రమం ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి**
**- సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లేష్**

**తూప్రాన్ మే 8 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు బలమని, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ,జిల్లా కమిటీ సభ్యులు లహరి,సీఐటీయూ నాయకులు ప్రవీణ్, యధమ్మ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరేందర్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మే 8 (జనం సాక్షి)**
లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండి, కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ సివిల్, డిప్లమా సివిల్, బీటెక్ సివిల్, ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలని, శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా



ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081 489, 732634404, 9441947339 లకు సంప్రదించాలని సూచించారు.

**లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం**



**వనపర్తి బ్యూరో మే 08 జనంసాక్షి**
లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థు ల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతు ందని కావున ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404: 9441947339లకు సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**మల్దకల్, మే 8 (జనంసాక్షి)**
మండల కేంద్రం సమీపంలోని రిజర్వాయర్ కాలువ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి గురువారము కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. గురువారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో రిజర్వాయర్ కాలువ సమీపంలో బైక్‌పై అమరవాయి నుండి బింగ్ దొడ్డికి వెళుతున్న ఉప్పరి నర్సింహులు (45)టీఎస్ 0 6 ఈ జె 9961 నెంబర్ బైక్‌ను మాక్స్ క్యాబ్ వాహనం,మోటార్ సైకిల్ టీఎస్ 08 యు జె 9366) రెండు వాహనాలు ఢీకొన్నాయి. వాహనం ఐజా నుండి గద్వాల్ వైపు వేగంగా డ్రైవర్, అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాదంలో నర్సింహులకు ముఖం,తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తమ్ముడు ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై సంబంధిత వాహన డ్రైవర్ శ్రీధర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నందీకర్ తెలిపారు.


## రైలు ఢీ కొని వ్యక్తి మృతి



**గద్వాల్ రూరల్ మే8 జనంసాక్షి**
గద్వాల మండలం మెల్ల చెరువు గ్రామంలో గద్వాల నుండి కర్నూలు కు వెళ్ళు రైల్వే మార్గం నందు గుర్తుతెలియని రైలు వ్యక్తిని ఢీ కొనడంతో మృతి చెందాడు. మస్క కృష్ణంనాయుడు తండ్రి నడిపి నాగన్న,వయస్సు 35 సంవత్సరాలు, వడ్డేపల్లి మండలం కొంకల గ్రామం. మెల్ల చెరువు గ్రామంలోని తన అన్న వాళ్ళ ఇంటికి బుధవారం గ్రామ దేవరకు వచ్చి, రాత్రి సమయంలో బహిర్భూమికి సమీపాన ఉన్న రైలు పట్టాల ప్రక్కన వెళ్ళి,అనంతరం రైలు పట్టాల వెంబడి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గాని,పట్టాలు దాటుతున్న క్రమంలో గాని, ప్రమాదవశాతు గుర్తు తెలియని రైలు గుద్దడం వలన మరణించి నట్లు రైల్వే పోలీసులు తెలియజేశారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్**



**సదాశివపేట మే 8(జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ వినతి పత్రం అందజేశారు. పట్టణ పరిధిలోని సర్వే నెంబర్ 590/1/2/1లో కాంగ్రెస్ నేత ,మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్య నారాయణ అక్రమ నిర్మాణాలు చేపట్టి, అద్దెకు ఇచ్చి డబ్బులు అర్జిస్తున్నారని చింతా గోపాల్ అన్నారు. గతంలో ఇచ్చిన ప్రభుత్వ భూమిని వెంటనే తీసుకొని, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకొని, అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధవి, ఎమ్మార్వో సరస్వతి, మున్సిపల్ కమిషనర్ ఉమాలకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్, పిల్లిగుండ్ల వీరేశం, సాతాని శ్రీశైలం, కలీం పటేల్, సమీ, నాసిర్,అవినాష్, సత్యనారాయణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూల నిర్వహణ

**ఉర్కొండ మే 8, (జనం సాక్షి)**
మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక కొరకు మండల స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు మాదారం, గుడిగానిపల్లి, రాచాలపల్లి, రేవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాలనుండి 175 దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం. శ్రీనివాసులు, ఎంపీడీవో ఈ. కృష్ణయ్య, హరిశ్చంద్ర ప్రసాద్ (యుకో బ్యాంకు మేనేజర్), లక్ష్మణ్ (ఎంపీఓ), సంతోష్, (ఏపీఎం), రామకృష్ణ (బిసి కార్పొరేషన్ బాధ్యులు), ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వెంకటేష్, రవికుమార్, ఖాజా, పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవం




**మక్తల్, మే 08 (జనంసాక్షి)**
నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో సాయి జ్యోతి ఉన్నత పాఠశాల నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ యువతి, యువకుల్లో, పిల్లల్లో, ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ ర్యాలీని జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరము అంబేద్కర్ చౌరస్తాలో బి. గోపాలం మాట్లాడుతూ ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని 17 జులై 1912లో మొరాకో దేశంలో అప్పటి అధ్యక్షుడు ఫీమో నెబియేలో ప్రారంభించారని తెలిపారు. తరువాత 1996 మే 7 నుండి అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము అన్ని దేశాలు జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందని, ఫిట్నెస్, ఆరోగ్యం, క్రీడల ప్రాముఖ్యత యువకులలో అథెలెటిక్స్ పెంపొందించడమే అథ్లెటిక్స్ దినోత్సవ ప్రధాన లక్ష్యమని అన్నారు. బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఎముకలు, కండరాలు గట్టిపడుతాయని తెలిపారు. సమాజంలో గౌరవం ఉంటుందని, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతుందని, క్రీడల కొరకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిక్షణ నిచ్చే కోచ్లు ఎన్. రాఘవేందర్, ఎస్.రమేష్ కుమార్, భీమిరెడ్డి, జాతీయస్థాయి క్రీడాకారులు మధుప్రియ, మహేశ్వరి, గౌతమ్, వెంకటేష్, సమత, అంజలి, బాలబాలికలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పియు అధికారులు

**మక్తల్, మే 08 (జనంసాక్షి)**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పాలమూరు విశ్వవిద్యాలయ అధికారులు సందర్శించారు. 2025-26 విద్యా సంవత్సరానికి కళాశాల అనుబంధాన్ని పొడిగించేందుకు అధికారులు వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ నారాయణగౌడ్ మాట్లాడుతూ కళాశాలలోని సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, అదనపు తరగతి గదులను వెంటనే మెరుగుపరచాలని పరిశీలనా కమిటీ సూచించిందని తెలిపారు. అధికారులు కళాశాలలోని బోధనా సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. రాబోయే విద్యా సంవత్సరానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై కళాశాల యాజమాన్యానికి పలు సూచనలు చేశారు.

## జాతీయస్థాయి క్రీడాకారులకు సన్మానం



**మక్తల్, మే 08 (జనంసాక్షి)**
ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ డే సందర్భంగా మక్తల్ పట్టణంలో ఈనాడు లక్ష అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును నారాయణపేట్ జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి సందర్శించినారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ చూపిన విశాలాక్షి, అలేఖ్య, రాజేశ్వరి, రాఘవేంద్ర, శివకుమార్ క్రీడాకారులను శాలువాతో సన్మానించారు. అనంతరం వెంకటేష్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో అథ్లెటిక్స్ క్రీడ విభాగంలో మక్తల్ పట్టణం నుండి అత్యధికంగా పథకాలు సాధించిన విద్యార్థులు ఉండడం అనేది చాలా గొప్ప విషయం అని, ఇంతటి ప్రతిభ కనబరిస్తున్న క్రీడాకారులకు, వారికి శిక్షణ ఇస్తున్న కోచ్ జగదీష్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో క్రీడాకారులు గొప్ప స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ శెట్టి, కోచ్ జగదీష్, జాతీయస్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం రూ:2 లక్షల ఎల్ఓసి అందజేత



**న్యాల్ కల్, మే 08, (జనం సాక్షి) :**
అత్యవసర చికిత్స కోసం రూ:2 లక్షల ఎల్ఓసి స్థానిక ఎమ్మెల్యే కే.మాణిక్ రావ్ అందజేశారు. మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామానికి చెందిన ఇస్మాయిల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇస్మాయిల్‌కు మెరుగైన చికిత్స కోసం గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ:2 లక్షల మేర ఎల్ఓసిని బాధ్యత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఇమ్రాన్, వినోద్ తదితరులు ఉన్నారు.

## జోన్ చైర్ పర్సన్‌గా దొడ్ల రాధారెడ్డి

**నాగర్ కర్నూల్ మే 8(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షులుగా ఉన్న దొడ్ల రాధా రెడ్డి జోన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. క్లబ్ అధ్యక్షురాలిగా పురుషులకు ధీటుగా సమర్థవంతంగా నిర్వహించినందుకు కాబోయే లయన్స్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి రాధా రెడ్డిని జోన్ చైర్ పర్సన్‌గా నియమించారు. ఈ మేరకు గోవా లో నిర్వహించిన జోన్ చైర్మన్‌ల శిక్షణకు హాజరయి శిక్షణ పూర్తి చేసుకొని ప్రస్తుత గవర్నర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రాధా రెడ్డి జోన్ చైర్ పర్సన్‌గా నియమితులు అయినందుకు క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు, క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.



## సమ్మెను విజయవంతం చేద్దాం

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్**



**మక్తల్, మే 08 (జనంసాక్షి)**
ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ పిలుపునిచ్చారు. మక్తల్ మండలంలోని కర్ని పి హెచ్‌సి మెడికల్ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీన జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో ఆశా కార్యకర్తలు అందరూపాల్గొంటారని మక్తల్ మండలంలోని పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ తిరుపతికి గురువారం ఆశలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు గోవిందమ్మ, సిఐటియు జిల్లా సహకార దర్శి గోవిందరాజ్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం, సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ యూనియన్ నాయకురాలు యశోద, అమ్మిన బేగం, ఇందిరా, అనిత, సుజాత, రాధిక, సావిత్రమ్మ, లక్ష్మి, మహేశ్వరి, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**నంగునూరు, మే 8 (జనం సాక్షి)**
నంగునూరు మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గురువారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థిక స్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరైంది. సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సాయం మంజూరు కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ కృషి చేశారు. ఈ మేరకు నంగునూరుకు చెటందిన కీర్తి లక్ష్మికి రూ.27,500 లు, సిద్దన్నపేట గ్రామానికి చెందిన దేవులపల్లి కనకయ్యకు రూ.18,500 ల సీఎం సహాయనిధి సాయం చెక్కులు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్ కుమార్, చేర్యాల బాలయ్య, రాగుల కనకయ్య, గోనేపల్లి శివ గౌడ్, పంగ శేఖర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, చాంద్ పాషా, కీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో 'జ్యోతి' వెలిగింది

**- కలెక్టర్‌చే సన్మానం**

**పెబ్బేరు మే 8 (జనం సాక్షి)**
పెబ్బేరు పట్టణానికి చెందిన నేశ బాలరాజ్ జయమ్మల కూతురు ఎం జ్యోతి ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పెబ్బేరు మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో 434 సాధించి మోడల్ స్కూల్‌కే ఫస్ట్ వచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం కలెక్టర్ ఆదర్శ సురభి విద్యార్థిని సన్మానించి, ప్రశంస పత్రం, సీల్డ్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.



# ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, మే 8 (జనం సాక్షి)**
జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరి టాయిలెట్స్ నిర్మించాలనీ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,మిషన్ భగీరథ,విద్య,వైద్య ఆరోగ్య,మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. టాయిలెట్స్ లేని పాఠశాలల్లో తప్పని సరిగా నిర్మించాల న్నారు. టాయిలెట్స్ నిర్మాణాలు ఒక నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులు 40 మంది అబ్బాయిలకు ఒక టాయిలెట్,30 అమ్మాయిలకు ఒకటి టాయిలెట్ లెక్కన విద్యార్థుల సంఖ్య ప్రకారం నిర్మించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో వంట గది, ప్రహరీ గోడ నిర్మాణం చేయాలన్నారు. గ్రామాల్లో సీసి రోడ్స్ పూర్తి చేయాలి,గురుకుల పాఠశాల,కళాశాలలో వాటర్ ట్యాంక్‌ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గురుకుల విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు మిషన్ భగీరథ నీరు తప్పని సరిగా సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని,మౌలిక వసతులు సదుపాయాలు కల్పించాలన్నారు. వివిధ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అధికారులు పాఠశాలకు వచ్చినపుడు స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలలో గ్రామ పంచాయతీలు భవనాలు నిర్మించాలన్నారు. గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల భవనాలు నిర్మించాలన్నారు. అంగన్వాడి అధికారులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి తనికి చేయాలన్నారు. సిడిపిఓలు సూపర్ వైజర్లతో సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి పంచాయతీ అధికారి సాయి బాబా, పిడి డిఆర్డిఏ జ్యోతి వైద్య అధికారినీ గాయత్రి దేవి, ఏఈ,డి,ఈలు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఎల్లప్పుడూ తమ భవిష్యత్ లక్ష్యాలపై దృష్టిపెట్టీ మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల రవాణా,వినియోగం గురించి సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రత్యేక వాహనంపై కుంభకర్ణుడి బొమ్మల రూపంలో ప్రదర్శన ద్వారా చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం అందరినీ ఆకర్షిస్తుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వై. మొగిలయ్య, ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయా విశ్వత విద్యాలయం రాజయోగి మంజుల, గద్వాల సిఐ టంగుటూరు శ్రీను,రూరల్ ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో గృహిణి మృతి





**న్యాల్ కల్, మే 08, (జనం సాక్షి) :**
మండలంలోని ఖలీల్ పూర్ గ్రామంలో విషాదం నెలకొంది. మేన మామ వివాహం కోసం ముందస్తుగా వచ్చి విద్యుత్ ప్రమాదానికి గురై మృత్యువాత పడింది. స్థానిక హద్నూర్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ మండలం ఖాసింపూర్ గ్రామానికి చెందిన జాంపాటి నాగరాజు భార్య జాంపాటి భాగ్యలక్ష్మి (35) ఈ నెల 9న వరుసకు మేన మామైన పూర్ణచందర్ వివాహం కోసం న్యాల్ కల్ మండలం, ఖలీల్ పూర్ గ్రామానికి వచ్చింది. గురువారం మధ్యాహ్నం ఉతికిన బట్టలను ఆరబెడుతుండగా ఉన్నట్టుండి విద్యుత్ ప్రమాదాన్ని గురైంది. ఇంటి ఆవరణ సమీపంలోనే 25 కేవి ట్రాన్స్ఫార్మర్ కు చెందిన ఎర్తింగ్ విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదం చోటు చేసుకుంది. స్పృహ కోల్పోయి పడిపోవడంతో వెను వెంటనే విద్యుత్ ప్రమాదానికి గురైన భాగ్యలక్ష్మిని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యాధికారులు వివరించారు. మృతురాలి భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెల్లా రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఉదయం మృతురాలి మేనమామ వివాహం ఉండడంతో కుటుంబంలో తీవ్ర విషాదచాయాలు నెల కొన్నాయి. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**శివ్వంపేట మే 8 జనంసాక్షి:**
మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన బోల్ల సృజన్ అనారోగ్యంతో బాధపడుతూ నగరంలోని ప్రైవేటు కార్పొరేట్ దావాఖానలో చికిత్స పొందుతున్నా సమయంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మీరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికీ దరఖాస్తు చేసుకున్నాడు. స్థానిక ఎమ్మెల్యే కృషితో బాధితుడికి ప్రభుత్వం నుంచి 25 వేల రూపాయల చెక్కు మంజూరైనది. ఈ చెక్కును గురువారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాదానందం తదితరులు ఉన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయానికి దాతల సహకారం

**పెబ్బేరు మే 8 (జనం సాక్షి) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కర్నూల్ (కల్లూరు) స్థానికులు జీ. కనకేశ్వరప్ప, శివకామేశ్వరి దంపతులు ఆలయ నిర్మాణంలో భాగస్వాములయరు. పెబ్బేర్ మండలంలోని సూగూరులో గల శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ పూనః నిర్మాణంలో ఆర్థికంగా సహకరించాలని కోరారు. గ్రామాన్ని సందర్శించి నగదు రూపేణ ? 50,116/-, మరియు బునాదిపూర్ భద్రయ్య 5,116/-, స్వామి 2,116/-,విరేష్ ఆచారి 1,1 16/-, ఈ మొత్తాన్ని నగదు రూపేణ శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు పెద్దికొట్లకు అందించారు. దేవాలయ నిర్మాణానికి ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భాన ఆర్థిక సహాయం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**రేవల్లి, మే 08 (జనంసాక్షి) :** ఇటీవల గోపాల్ పేట్ మండలం బుద్ధారం గ్రామంలో అర్జునయ్య ఇంట్లో ఇటీవల జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 04:00 గంటల సమయంలో గోపాల్ పేట కోదండ రామస్వామి టెంపుల్ పరిసర ప్రాంతాల్లో గోపాల్ పేట్ ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా, ఇద్దరు అనుమానిత వ్యక్తులు పోలీసువారిని చూసి పారిపోవుచుండగా, వారిద్దరిని పట్టుకొని విచారణ చేయగా వారిలో ఒకరు బింగి శ్రీకాంత్ తండ్రి దస్తగిరి, కులం గొల్ల, బుద్దారం గ్రామానికి చెందిన వ్యక్తి, మరొకరు మాండ్ల నరేష్ తండ్రి వెంకటయ్య, కులం బోయ, శంకర్ గంజ్, వనపర్తి కి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరు తేదీ 07-05-2025 రోజు బుద్ధారం గ్రామంలో అర్జునయ్య ఇంట్లో దొంగతనం చేశామని ఒప్పుకున్నారు. వీరిద్దరూ గతంలో వివిధ కేసుల్లో జైలు శిక్ష అనుభవించగా జైలో వీరిద్దరు పరిచయం అయ్యారు పరిచయం అనంతరం జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి దొంగతనాలు చేస్తున్నారు. వారి నుండి డబ్బులను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# చెరువును తలపిస్తున్న అంగడి బజారు



(మొదటి పేజీ తరువాయి) గ్రామాల ప్రజల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చెరువును తలపిస్తుండ టంతో ప్రజలు నడవాలంటే అటుగా వైపు వెళ్ళాలి అంటేనే తీవ్ర ఇబ్బందులు గురవుతు న్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రతి రోజు అటు వైపు వెళ్తున్నా గుంతలను చూసిచూడనట్లుగా వ్యవహరిస్తూ ఉండటం వారి పని తీరుకు నిదర్శనం. ఇటీవల సీపీఐ పార్టీ నాయకులు వర్షపు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ప్రజా ప్రతినిదులు, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అంగడి బజార్ చుట్టుపక్కల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజలందరు ఏకం అయ్యి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నా రు. అంగడి బజారును పట్టించుకోని అధికారులు -



ఎస్.కే షాహేద్ చిరు వ్యాపారి

చే ర్యాల పట్ట ణంలో ప్రతీ మంగళవారం అంగడి సంతా జరుగుతుంది. వివిధ గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు వస్తూ వెళు ంటారు. కొద్దిపాటి వర్షా నికే చెరువును తలపించేలా నీరు నిలవడంతో దోమల బెడదతో పాటు బురదలో నడవాల ంటే చిరు వ్యాపారస్తులు, ప్రజలు ప్రయాణి కులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు, పాలకులు అంగడి బజారు చుట్టూ సీసీ రోడ్డు నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరారు.